## యాజమాన్యమే బాధ్యత వహించాలి

- టీబీజీకేఎస్ డిమాండ్

రామగిరి, జూలై 16: సింగరేణి ఆర్జీ–3 ఓసీపీ–2 ప్రాజెక్టులో విధి నిర్వహణలో ఆపరేటర్ ఆంజనేయులు మృతికి యాజ మాన్యం, గుర్తింపు సం ఘం బాధ్యత వహించాలని టీబీజీకేఎస్ ఆర్జీ–3 ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబ య్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పింగిలి సంపత్ రెడ్డి, నాయకులు రమేశ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత రావు, కేశవరావు డిమాండ్ చేశారు. మరో ఏడు నెలల సర్వీసు మాత్రమే మిగిలి ఉన్న ఆంజనే యులును నాన్ ఆపరేషన్ సెక్షన్ నుంచి తీసి ఆపరేషన్ సైడ్ మూడు షిఫ్టులలో డ్యూటీ చేయమని పంపించా రని పేర్కొన్నారు. ఆంజనే యులు అనా రోగ్య రీత్యా రాత్రి షిఫ్టులో డ్యూటీ చేయలేనని ఆందోళనకు గురై గుండె పోటుతో చనిపోయాడన్నారు. ఓసీపీ–2లో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని కార్మికుల హక్కులను కాపాడాల్సిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘా లు యాజమాన్యం అడుగులకు మడుగు లు ఒత్తడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.

**PUBLIC NOTICE**

Notice is hereby given to whom soever it may concern that my client by name **NAIDU M J** S/o APPALANAIDU, Aged about 60 years, who has working as Senior Manager in NTPC, Staff Code No. 031091, R/o Qr.No. C12-21, PTS, Jyothinagar, Ramagundam Mdl, Peddapally Dist, Telangana State, originally his wife's name is **GEDELA BHAVANI** this name entered her S.S.C Memo vide Roll No. 543828 and her Aadhar Card but her name entered in my client Naidu M J's Employees Records as **M. BHAVANI** as Nominee. Therefore above said two named pertaining to my client's wife only. she is one and the same person but not to others. Hence she intended to change her name from M. BHAVANI to **GEDELA BHAVANI** in NTPC Company records.

Any person having any any objection for the name changed of my client's wife, may contact the undersigned within 7 days from the date of publication of this notice, failing which my client will proceed to complete the process and no subsequent objection or claim whatsoever shall we entertained.

Sd/- **MOHD. SALEEM BAIG,**
Advocate & Notary
Godavarikhani, Cell No. 97015 83350.

నమస్తే తెలంగాణ CLASSIFIED

**OLD AGE HOME**

★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All

**CHANGE OF NAME**

★I, **KONAPARTHI ROJA,** D/o KONAPARTHI RAJENDHAR, Beedi Roller, shall henceforth be known as **NARUKULLA ROJA W/o. RAMESH.**
NTK-000

**CHANGE OF DATE OF BIRTH**

★I, **YELLALA KONDAL REDDY** Father of No.16122727H, Rank: NK, Name: **YELLALA KIRAN KUMAR,** R/o. H.No.4-64/6/3, Village: Porandla, Mandal: Thimmapur, Dist: Karimnagar, State: Telangana, Pin:505469, My Correct Date of Birth is 02/02/1971 but not 02/02/1972 vide affidavit dated 13/02/2024, Henceforth My Date of Birth is 02/02/1971 for all Purposes.
NTK-325463

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం

GST 5% వర్తించును

Cell: 91827 77571

# శున 'కాలు'.. పీకేస్తున్నయ్



గోదావరిఖని ఎల్‌బీ నగర్‌లో కుక్కల స్వైర విహారం

- రామగుండంలో హడలెత్తిస్తున్న వీధి కుక్కలు
- రోజుకు 10 నుంచి 20 మంది బాధితులు
- 8వ కాలనీలో వింత వ్యాధులతో కుక్కల విహారం
- చిన్నారులు, వృద్ధులపై దాడులు
- భయాందోళనలో నగర ప్రజలు

కోల్‌సిటీ, జూలై 13: రామగుండం కార్పొరేషన్‌లో కుక్కల బెడద తీవ్రరూపం దాల్చింది. నగరంలో ఎక్కడ చూసినా రోడ్లపై గుంపులుగా గుంపులుగా తిరుగుతూ ఒక్కసారిగా పాదచారులు, వాహన దారులపై దాడులు చేస్తున్నాయి. దీంతో జనాలు రోడ్లపైకి రావాలంటేనే జంకేతున్న పరిస్థితి నెల కొంది. కుక్కలను నివారించే చర్యలకు చట్టాలు అడ్డుగా ఉన్నాయని చెబుతూ అధికారులు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారే తప్ప, ఆ బెడదను తప్పించే చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. కార్మిక క్షేత్రంలో దాదాపు 2వేలకు పైగా వీధి కుక్కలు రోడ్లపై తిరుగుతూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. కుక్కల దాడిలో ఇప్పటికే మరణించిన ఘటనలూ ఇక్కడ ఉన్నాయి. తాజాగా మంగళవారం యైటింక్లయిన్ కాలనీలో వింత వ్యాధులు సోకిన కుక్కలు గుంపులుగా తిరుగుతుండడంతో స్థానికులు మరింత భయాందోళన చెందుతున్నారు. పాలన యంత్రాంగం తమకేమి పట్టనట్టు వ్యవహరించడంపై ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**రామగుండంలో జఠిలంగా కుక్కల బెడద...**

జిల్లాలోని ఇతర మున్సిపాలిటీల్లో కుక్కలను పట్టేందుకు కాంట్రాక్టులు ఇవ్వడంతో ఆయా ప్రాంతాల్లో పట్టిన కుక్కలను కోల్‌బెల్టు పరిసర ప్రాంతాల్లో వదిలిపెడుతున్నారు. దీంతో ఏ వీధిలో చూసినా కుక్కల గుంపులు కనిపిస్తున్నాయి. ఈ సమస్య గోదావరిఖని ఎల్‌బీ నగర్, కళ్యాణ్‌నగర్, మేదరి బస్తీ, కూరగాయల మార్కెట్, రాంనగర్ తదితర ప్రాంతాల్లో ఎక్కువగా ఉంది. ఈవిషయమై నగరంలోని పలువురు కార్పొరేటర్లు, వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ సభ్యులు నగర పాలక కమిషనర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌కు వినతి పత్రాలు అందజేసినా, అధికారుల్లో ఎలాంటి స్పందన కానరావడం లేదు.

**8వ కాలనీలో వింత వ్యాధులతో...**

యైటింక్లయిన్ కాలనీలో వింత వ్యాధులతో కుక్కలు స్వైర విహారం చేస్తుండడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఈ విషయమై అక్కడి ప్రజలు సామాజిక మాధ్యమం ద్వారా నగర పాలక సంస్థ కమిషనర్‌కు విన్నవించారు. ఎక్కడి నుంచి వచ్చాయో తెలియదు గానీ, ఒంటి మీద గాయాలు, జుట్టు రాలిపోయిన శునకాల నివాస గృహాల మధ్య తిరుగుతూ రోడ్ల మీద వచ్చిపోయే వాహనాల మీద ఎగబడ్డాయి. దీంతో స్థానికులు ఇళ్ల నుంచి బయటకు రాలేకపోతున్నారు. ఇక్కడి ఓ ప్రజాప్రతినిధి సైతం కుక్క కాటుకు గురైనట్లు తెలిసింది.

**వాకర్స్ ఆందోళన**

ఉదయం, సాయంత్రం వ్యాయామం కోసం గోదావరిఖని జవహర్‌నగర్ సింగరేణి స్టేడియంకు వచ్చే వాకర్స్ ఆందోళన చెందుతున్నారు. స్టేడియంలో సైతం కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఆరోగ్యం కోసం స్టేడియంకు వస్తే కుక్కలు దాడిలో దవాఖాన పాలయ్యే ప్రమాదం ఉందంటూ వాకర్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**కరిస్తే ప్రాణాంతకమే**

ప్రస్తుత వర్షాకాలంలో కుక్కలు కరిస్తే సమస్య మరింత జఠిలమయ్యే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కుక్కలు కరిస్తే రేబిస్ వ్యాపించడంతో పాటు ప్రాణాలు సైతం పోయే అవకాశాలున్నాయంటున్నారు. నగరంలో ఇటీవల వీధి కుక్కలు చిన్నారులు, పాదచారుల పిక్కలు పీకుతున్నా అధికార యంత్రాంగం పట్టింపు మాత్రం కరువైంది. ఖని ప్రభుత్వ దవాఖానకు నిత్యం 25 మంది కుక్క కాటు బాధితులు వస్తున్నారు. రేబిస్ టీకా వేయించుకుంటున్నారు. నెలకు 250 నుంచి 300 మంది ఉంటున్నారని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. కుక్క కాటుకు గురయ్యేవారు నెలలో నాలుగుసార్లు నివారణ మందు వేయించుకోవాల్సి ఉంటుంది.

**రామగుండంలో జరిగిన సంఘటనలు కొన్ని...**

32వ డివిజన్ ఎల్‌బీ నగర్‌లో హమాలీ కార్మికుడు ధర్మేందర్ వీధి కుక్కలు దాడి చేయడంతో తీవ్ర గాయాల పాలై మృతి చెందాడు. మున్సిపల్ సూపర్‌వైజర్ సుగుణాకర్‌పై కూడా కుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. నర్రశాలపల్లికి చెందిన కటారి మల్లమ్మ అనే వృద్ధురాలు వీధి కుక్కలు దాడి చేయడంతోనే చనిపోయింది. ఇలా కుక్కల దాడిలో గురైన వారు నిత్యం 20 నుంచి 30 మంది వరకు గోదావరిఖని ప్రభుత్వ దవాఖానకు ఓపీగా వచ్చి చికిత్స చేయించుకుంటున్నారు.

### ప్రాణాలు పోతున్నా పట్టింపు లేదు



కొద్ది రోజులుగా వీధిలోకి రావాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. నగరంలో ఎక్కడ చూసినా కుక్కల బెడద ఎక్కువైంది. చిన్నారులు, వృద్ధులపై దాడి చేస్తున్నాయి. వాటి నివారణకు చర్యలు తీసుకోవాలి. వెంటనే కాంట్రాక్ట్ పిలిచి కుక్కలను పట్టి దూరంలోని అడవి ప్రాంతాలకు తీసుకవెళ్లి వదలాలి. పిల్లలు ఆడుకోవడానికి బయటకు వెళ్తామంటే భయంతో పంపించడం లేదు. స్థానిక ఎమ్మెల్యే ఈ విషయంలో దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలి.

**బొల్లం మధు బాబు, వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ సభ్యుడు**

### టెండర్ పిలిచాం



కుక్కల బెడద తీవ్రంగా ఉన్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. చాలా చోట్ల కుక్కల దాడిలో పలువురు గాయపడుతున్నది నిజమే. వాటి నివారణ కోసం చర్యలు తీసుకుంటున్నం. కుక్కల్లో సంతానోత్పత్తి నివారించేందుకు యానిమల్ బర్త్ కంట్రోల్ నిర్మాణానికి టెండర్ కూడా పిలిచాం. ఎవరూ ముందుకు రావడం లేదు. తదుపరి చర్యలు కూడా తీసుకుంటాం. కుక్కలు అధికంగా సంచరించే ప్రాంతాల సమాచారం ఇస్తే కార్మికులను పంపించి తరిమేస్తాం.

**సీహెచ్ శ్రీకాంత్, నగర పాలక సంస్థ కమిషనర్**

### భయంగా ఉంది..



నేను సింగరేణి ఓసీపీలో ఈపీ ఆపరేటర్‌గా పని చేస్తా. సెకండ్ షిఫ్ట్ డ్యూటీకి వెళ్లి తిరిగి రాత్రి 10 గంటల సమయంలో ఇంటికి రావాలంటే చాలా భయంగా ఉంది. విఠల్‌నగర్, ఫైవింక్లయిన్, తిలక్‌నగర్ ఏరియాల్లో కుక్కలు వాహనాల వెంట పడుతున్నాయి. వాటి నుంచి తప్పించుకొని సురక్షితంగా ఇంటికి వెళ్లడం నిత్య కృత్యమైంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఇప్పటికైనా కుక్కల బెడదను తప్పించాలి.

**కనకం రమణయ్య, సింగరేణి కార్మికుడు, (గోదావరిఖని)**

## 'రుణ మాఫీ' పేరిట కాంగ్రెస్ మోసం




మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

కమాన్‌పూర్, జూలై 16: ఎన్నికల ముందు రైతులకు రూ.2లక్షల రుణ మాఫీ చేస్తామంటూ ప్రవేశపెట్టిన కాంగ్రెస్ తీరా అధికారంలోకి వచ్చాక ఆంక్షల పేరిట కోత పెట్టడం మోసం చేయడమేనని బీఆర్‌ఎస్‌వై మండల అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్ ఆరోపించారు. కమాన్‌పూర్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఎలాంటి ఆంక్షలు పెట్టబోమని చెప్పి, ఇప్పుడేమో మాట మార్చారని విమర్శించారు. రుణమాఫీకి కుటుంబాన్ని గుర్తించడానికి రేషన్ కార్డు లింక్ చేయడం, పీఎం కిసాన్ నిబంధనలు అమలు చేస్తామని పేర్కొనడంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ వైఖరి వెల్లడవుతుందన్నారు. ఈ నిబంధనల వల్ల రుణ మాఫీ అర్హుల సంఖ్య నూటికి 80 శాతం తగ్గుతుందన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్ తాటికొండ శంకర్, ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, మాజీ ఉపసర్పంచ్ సాయికుమార్, నాయకులు నీలం శ్రీనివాస్, చొప్పరి శ్రీనివాస్, తోట రాజ్ కుమార్ పాల్గొన్నారు..

## పీఏసీఎస్ తనిఖీ

ముత్తారం, జూలై 16: ముత్తారం ఏపీసీఎస్ సహకార సంఘాన్ని మండల వ్యవసాయ సాధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు. మంగళవారం పిఏసిఎస్ చైర్మన్ యాదగిరి రావుతో కలిసి ఆయన తనిఖీ చేశారు. గోదాంలో 80 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు, యూరియా కావాల్సిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పిఏసిఎస్ చైర్మెన్ యాదగిరి రావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుతామని యూరియతో పాటు కాంప్లెక్స్ ఎరువులు ఉన్నాయని తెలిపారు.

## రీజినల్ ల్యాబ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గోదావరిఖని, జూలై 16: సింగరేణి ఆర్జీ–1 ఏరియాలోని రీజినల్ ల్యాబ్‌లో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోశం పేర్కొన్నారు. మంగళవారం సంబంధిత కార్యాలయంలో అధికారులను కలిసి మాట్లాడారు. ఇక్కడ ఏఐటీయూసీ రీజినల్ ల్యాబ్ డిపార్టుమెంట్ కార్యదర్శి దాతు సత్యనారాయణ, నాయకులు పోయిల రాజేశ్, ఉద్యోగులు ఉన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | భారత ప్రభుత్వ రంగ సంస్థ

**గోదావరిఖని శాఖ**
విద్యానగర్, న్యూ అశోక థియేటర్ సమీపాన, గోదావరిఖని, పెద్దపల్లి జిల్లా-505209

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**
**{సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1)}**

దిగువ సంతకందారు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గోదావరిఖని శాఖ యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 22,45,016.69/- (ఇరవై రెండు లక్షల నలభై ఐదు వేల పదహారు రూపాయల అరవై తొమ్మిది పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీత: 1. శ్రీ బైరి శ్రీనివాస్ తండ్రి సమ్మయ్య, 2. సహ–రుణగ్రహీత: శ్రీమతి బైరి రమాదేవి భర్త బైరి శ్రీనివాస్, 3. గ్యారంటార్: శ్రీ గుండోజు అంజయ్య తండ్రి నర్సయ్య వారిని** కోరుతూ 19.04.2024 తేదీగల డిమాండ్ నోటీసు జారీచేశారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **15 జూలై, 2024**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 19.04.2024 నాటికి **రూ. 22,45,016.69/- (ఇరవై రెండు లక్షల నలభై ఐదు వేల పదహారు రూపాయల అరవై తొమ్మిది పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ కలిపి సదరు మొత్తం కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్–సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

**స్థిరాస్తి వివరణ**
**తనఖాపెట్టబడిన స్థిరాస్తి వివరాలు దిగువ ఇవ్వబడినవి:**

రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ సబ్‌జిల్లా పెద్దపల్లి పరిధిలో, పెద్దపల్లి జిల్లా, రామగుండం మండలం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ (కోడ్ నెం.2007011)లోని జనగాం రెవెన్యూ గ్రామంలోని లక్ష్మీనగర్ లొకాలిటీ వద్ద, గ్రౌండ్ ఫ్లోర్‌లో 456.50 చ.అడుగులు మరియు మొదటి అంతస్తులో 473.00 చ.అడుగులు మరియు రెండవ అంతస్తులో 505.00 చ.అడుగుల్లో, ఆర్‌సిసి రూఫ్డ్ ప్లింత్ ఏరియాలో, 65.52 చ.గజాలు లేదా 54.84 చ.మీటర్లు విస్తీర్ణం, ఇం.నెం.19-6-416 మరియు 19-6-417 కలిగిన ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు యావత్తు, సరిహద్దులు: తూర్పు: వి.రంగస్వామి ఇం.నెం.19-6-418, పడమర: 40 అ.వెడల్పు లక్ష్మీనగర్ రోడ్, ఉత్తరం: వి.రంగస్వామి ఇం.నెం.19-6-418, దక్షిణం: ఎమ్‌డి ఆరిఫ్ ఇం.నెం.19-6-415.

*03.07.2024 తేదీన ఇవ్వబడిన స్వాధీనత ప్రకటన ఉపసంహరించుకోబడినదని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

తేది: 15.07.2024
ప్రదేశం: గోదావరిఖని

సం/– చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## దేశానికే గర్వకారణం త్రీడి ఆర్టిస్ట్ కృష్ణ



త్రీడి ఆర్టిస్ట్ కృష్ణను అభినందిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

రామగిరి, జూలై 16: రామగిరి మండలానికి చెందిన త్రీడి ఆర్టిస్ట్ ఎస్ఎస్ఆర్ కృష్ణ దేశానికే గర్వకారణమని మంత్రి శ్రీధర్‌బాబు కొనియాడారు. దేశంలోనే తొలి త్రీడి డ్రాయింగ్ పుస్తకానికి కాపీరైట్ హక్కులు పొందిన వ్యక్తి అని ప్రశంసించారు. 2020లో అంతర్జాతీయ త్రీడి ఆర్టిస్ట్ కృష్ణ రచించి చెన్నై సంస్థ ద్వారా ప్రచురణ చేసిన దేశంలోనే త్రీడి డ్రాయింగ్ పుస్తకానికి కాపీరైట్ హక్కులు పొందాడు. కృష్ణ చేస్తున్న కృషిని మంత్రి శ్రీధర్‌బాబు అభినందించారు.

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ధర్మారం,జూలై16: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెవెన్యూ శాఖ అధ్వర్యంలో మంగళవారం కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ 64 మందికి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రజిత, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,ఆర్ఐ వరలక్ష్మి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, ఏఎంసీ చైర్మన్ లావుడ్య రూప్లా నాయక్, వైస్ చైర్మన్ అరిగె లింగయ్య, డైరెక్టర్లు కాంపెల్లి రాజేశం, గంధం మహిపాల్, బద్దం గంగారెడ్డి, అలువాల రాజేశం పాల్గొన్నారు.

**రోడ్డు పరిశీలన**

ధర్మారం నుంచి ఎండపల్లి గ్రామానికి వెళ్లే పాత రహదారిని విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరిశీలించారు. పాత రహదారిని విస్తరించి కొత్త రోడ్డు నిర్మించాలని,ఈ మార్గంలో వంతెన నిర్మాణం చేపట్టాలని మాజీ ఎంపీటీసీ పాలకుర్తి రేణుకా దేవి రాజేశం గౌడ్, ముదిరాజ్, రైతులు కోరారు. ఈ మేరకు విప్ పరిశీలించారు. ఆయన వెంట నాయకులు పాలకుర్తి రాజేశం, కాడె సూర్య నారాయణ, దేవి జనార్దన్, వొడ్నాల శంకరయ్య, కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, ఓరెం చిరంజీవి పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న విప్ అడ్లూరి లక్ష్మణ్

## ఫలించిన బిట్టుపల్లి రైతుల ఆందోళన



రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్ రాజయ్య

మంథని రూరల్, జూలై 16: పొలాలకు వెళ్లే రహదారిని కబ్జా చేశారని మంథని మండలం బిట్టుపల్లి గ్రామ రైతులు చేపట్టిన ఆందోళన ఫలించింది. అధికారులు స్పందించి వారి సమస్యను మంగళవారం పరిష్కరించడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. వందల ఏళ్లుగా రైతులు తమ వ్యవసాయ పనుల కోసం పొలాల వద్దకు వెళ్లేందుకు వినియోగిస్తున్న చెరువుకట్ట, రహదారిని కొందరు కబ్జా చేసిన తీరుపై రైతులు కన్నెర్ర చేసిన విషయం విధితమే. ఈ నెల 13న మంథనిలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళనకు దిగగా, తహసీల్దార్ రాజయ్య సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు తహసీల్దార్ చెరువు స్థలం వద్దకు వెళ్లి అధికారులతో పంచనామా చేసి వాస్తవాలు తెలుసుకున్నారు. ఏన్నో ఏళ్లుగా ఉన్న చెరువుకట్ట, రహదారిని అక్రమంగా తమ పొలాల్లో కలుపుకోవడం తప్పని సూచించారు. మరోసారి ఇలాంటి చర్యలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రహదారి స్థలాన్ని రహదారికే తిరిగి కేటాయించాలని సూచించారు. అదే విధంగా రహదారికి ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని ఆదేశించారు. తమ సమస్యను పరిష్కరించిన తహసీల్దార్‌కు మాజీ సర్పంచ్ పోగుల సదానందం, రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్ఐ వెంకటకృష్ణ, ఆర్ఐ త్రివేణితోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## గోదావరి వద్ద భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు

మంథని, జూలై 16: గోదావరి తీరంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేశ్‌రెడ్డి మంగళవారం ప్రత్యేక ఏర్పాట్లు చేయించారు. తొలి ఏకాదశి సందర్భంగా గోదావరి నదికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదనే ముందస్తు చర్యల్లో భాగంగా మున్సిపల్ సిబ్బందితో ప్రత్యేక పారిశుధ్య పనులు, షవర్లకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయించారు. వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, తదితరులున్నారు.

**'మహిళా శక్తి'పై అవగాహన**

మహిళా శక్తి పథకంపై మున్సిపల్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో కమిషనర్ గుట్టల మల్లికార్జునస్వామి పట్టణంలోని మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. అర్హులైన మహిళలు వినియోగించుకోవాలని కోరారు.

## అమ్మమాట-అంగన్‌వాడీ బాట

గోదావరిఖని, జూలై 16: పట్టణంలోని 42వ డివిజన్‌లో డివిజన్ కార్పొరేటర్ బాలరాజ్ కుమార్ మంగళవారం అమ్మమాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డివిజన్‌ల్లో అంగన్‌వాడీ టీచర్లు చిన్నారులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇక్కడ అంగన్ వాడీ టీచర్లు ఎన్ ఉమారాణి, పీ వాణి, సహాయకురాలు ఆర్ రాధ, జీ రాజేశ్వరి, డివిజన్ సమైక్య అధ్యక్షురాలు హేమలత, ఆర్పి పద్మ, శ్రీకల, స్రవంతి, ఏఎన్ఎం స్వప్న ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్, జూలై16: అమ్మమాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా కాల్వశ్రీరాంపూర్–2, ఇద్లాపూర్ గ్రామాల్లో చిన్నారులతో కలిసి అంగన్‌వాడీ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సావిత్రి, కార్యదర్శి శ్రీకాంత్, అంగన్‌వాడీ టీచర్లు హాజీర, సునీత, రజిత, స్వరూప, సుమలత, శారద తదితరులు ఉన్నారు.

## భద్రతతో ఉత్పత్తి సాధించాలి

రామగిరి, జూలై 16: భద్రతతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలని ఆర్జీ–3 జీఎం సుధాకర్ రావు సూచించారు. ఈమేరకు ఆర్జీ–3 ఏరియాలోని గనులకు సంబంధించి భద్రత, బొగ్గు ఉత్పత్తి, రవాణాపై మంగళవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓసీపీ–1,2 గనుల్లో ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, ఓబీ లక్ష్యాల అంశాలపై చర్చించారు. వివిధ విభాగాల పనితీరును పరిశీలించారు. నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు, రవాణాకు అనుగుణంగా తమవంతు కృషి చేస్తూ లక్ష్యాలను భద్రతతో సాధించాలని అందుకు కావాల్సిన చర్యలు చేప ట్టాలన్నారు. ఓసీపీలో నీటి సంపులు సక్రమంగా నడిచే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకా లంలో ఉత్పత్తికి అంతరాయం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఫైనాన్స్ జీఎం శ్రీనివాసులు, అధికారులు రాధా కృష్ణ, రాజేందర్, ఇంజినీర్ శేఖర్‌బాబు, సేఫ్టీ అధికారి వెంకటరమణ, డీజీఎం చంద్రశేఖర్, కాశీ విశ్వేశ్వర రావు, సర్వే అధికారి జనార్దన్ రెడ్డి, కర్ణ, రాజారెడ్డి, పీఎం రవీందర్ రెడ్డి, ఇంజినీరు నాగ రాజు, మేనేజర్లు ఉదయ్ హరిజన్, రామారావు ఉన్నారు.

## కేంద్ర నిధులతో కాంగ్రెస్ శంకుస్థాపనలు

- సీఎం బంధువుల కంపెనీకి కాంట్రాక్టు..
- కమీషన్లు ముట్టాకే పనులు ప్రారంభం
- మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధూకర్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, జూలై 16: కేంద్రం నిధులతో రాష్ట్రం ప్రభుత్వం అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నదని, కాంగ్రెస్ ప్రజాప్రతినిలు తామే చేయిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధూకర్ విమర్శించారు. మంథనిలోని రాజగృహలో మంగళవారం ఆయన మాట్లాడారు. సోమవారం మంథనిలోని పోచమ్మవాడలో రూ.12. 10 కోట్ల నిధులతో అమృత 2.0 పథకం కింద వాటర్ ట్యాంక్, పైపు లైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారన్నారు. ఈ నిధులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయగా, తామే చేయించినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ అమృత పథకం పనులు సీఎం రేవంత్‌రెడ్డి బంధువులకు చెందిన శోధ కన్‌స్ట్రక్షన్‌కు ఆర్డర్ కాగా, ఈ కంపెనీ నుంచి హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు. కమీషన్లు ముట్టాకే శంకుస్థాపన చేశారన్నారు. ఈ పనులను అడ్డుకోవద్దని కాంగ్రెస్ నాయకులకు స్వీట్ వార్నింగ్ ఇచ్చారని ఆరోపించారు. ఇదే మంథనిలో పేదోళ్ల ఇండ్లను కూల్చి వేస్తుంటే ఈ ఎమ్మెల్యే ఎందుకు మాట్లాడలేదో చెప్పాలన్నారు. ఎమ్మెల్యే హైదరాబాద్‌లో.. మంథనిలో ఆయన సోదరులు కమీషన్లు తీసుకుంటూ అక్రమ దందాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ కార్యాలయం పదేళ్లుగా పంచాయతీ భవనంలోఉందనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.35 కోట్లు తెచ్చామని గొప్పలు చెబుతున్నారని, కానీ అవి ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పడం లేదన్నారు. టీయూఎఫ్ఐడీసీ కింద బ్యాంక్ ద్వారా లోన్ తీసుకున్నారని చెప్పారు. అవి మళ్లీ తిరిగి చెల్లించాల్సిందేనని, దీన్ని వల్ల మున్సిపాలిటీకి భారమేనన్నారు. ప్రజలను మభ్యపెడుతూ అబద్ధాలతో అధికారంలో ఉండడం గొప్పకాదన్నారు. పట్టణ ప్రజలు ప్రతీ విషయాన్ని గమనించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తగరం శంకర్‌లాల్, ఆరెపల్లి కుమార్, సెగ్గెం రాజేశ్, గర్రెపల్లి సత్యనారాయణ, కాయితి సమ్మయ్య, జక్కుల ముత్తయ్య, గొబ్బూరి వంశీ, మాచిడి రాజుగౌడ్, బత్తుల సత్యనారాయణ, వేల్పుల గట్టయ్య, బండారి ప్రసాద్, ఆసిఫ్ పాల్గొన్నారు.

## బ్లూకోల్ట్స్ సిబ్బందికి ప్రత్యేక మొబైల్ నంబర్లు



టార్చిలైట్ అందజేస్తున్న ఖని ఏసీపీ

ఫర్టిలైజర్‌సిటీ, జూలై 16: గోదావరిఖని ఒకటో తాణా పరిధిలోని బ్లూకోల్ట్స్, పెట్రోకార్ డ్యూటీ సిబ్బందికి ప్రత్యేక పర్మినెంట్ మొబైల్ ఫోన్ నెంబర్లను పోలీస్‌స్టేషన్‌లో గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్ మంగళవారం అందజేశారు. రాత్రి వేళలో చీకటి ప్రదేశాల్లో కూడ గస్తీ నిర్వహించేలా టార్చిలైట్లను అందజేశారు. లాఠీలు కూడా తీసుకెళ్లాలని సూచించారు. వర్షానికి మొబైల్ ఫోన్ల, ట్యాబ్‌లు, డయల్ 100 ఫోన్‌లు తడవకుండా బ్యాగులు అందజేశారు. ఇక్కడ గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, రవీందర్, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాళ్లు బదిలీ

ధర్మారం,జూలై16: మల్లాపూర్,నంది మేడారం సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాళ్లు బదిలీ అయినారు. మల్లాపూర్ ప్రిన్సిపాల్ గిరిజ గర్రెపల్లి గురుకులానికి బదిలీ కాగా ఆమె స్థానంలో మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేట బాలికల గురుకుల ప్రిన్సిపాల్ దేవసేన వచ్చారు. ఈ మేరకు బాధ్యతలు స్వీకరించారు. నంది మేడారం గురుకుల ప్రిన్సిపాల్ శైలజ హన్మకొండ జిల్లా ధర్మసాగర్ బాలికల గురుకులానికి బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ గురుకుల ప్రిన్సిపాల్ యుగేందర్ లక్ష్మి బదిలీపై వచ్చారు.

## రెండోరోజు లాయర్ల విధుల బహిష్కరణ

ఫర్టిలైజర్‌సిటీ, జూలై 16: గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీశ్‌పై గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో తప్పుడు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారని ఆరోపిస్తూ గోదావరిఖని న్యాయవాదులు రెండో రోజూ విధులు బహిష్కరించారు. గోదావరిఖనిలోని అదనపు జిల్లా న్యాయస్థానం, సబ్ కోర్టు, మున్సిఫ్‌కోర్టు కాంప్లెక్స్‌లోని కోర్టులోని న్యాయవాదులు మంగళవారం విధులు బహిష్కరించి నిరసన తెలిపారు.

## కానిస్టేబుళ్లకు సన్మానం

ఫర్టిలైజర్‌సిటీ, జూలై 16: రామగుండం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఐదుగురు కానిస్టేబుళ్లకు వీడ్కోలు పలికారు. మంగళవారం ట్రాఫిక్ ఠాణాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిని సన్మానించారు. ఇక్కడ హెడ్‌కానిస్టేబుల్ రాజేశం కానిస్టేబుళ్లు రాజమౌళి, లక్ష్మణ్, సంపత్‌కుమార్, అశోక్ ఉన్నారు.

జూలపల్లి, జూలై 16 : జూలపల్లి ఠాణాలో పని చేసిన ఏఎస్ఐ శ్రీనివాస్‌రావును ఎస్ఐ శ్రీధర్ మంగళవారం సన్మానించారు. ఏఎస్ఐ రామగుండం ట్రాఫిక్ విభాగానికి బదిలీపై వెళ్లగా వీడ్కోలు పలికారు. ఇక్కడ మానుమండ్ల శ్రీనివాస్, అమరగాని సాయి, నెరువట్ల మహేందర్, మాతంగి చిరంజీవి, రమేశ్ పాల్గొన్నారు.

## వెన్నంపల్లి లో వైద్య శిబిరం

కాల్వశ్రీరాంపూర్, జూలై16: కూనారం ప్రభుత్వ దవాఖాన డాక్టర్ భావన ఆధ్వర్యలో వెన్నంపల్లిలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. 62 మందికి ఆరోగ్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. నలుగురి నుంచి రక్త నమూనాలు సేకరించారు. హెచ్ఈవో ఆరెల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి నిల్వ ఉన్న నీటిని పారబోశారు.

జూలపల్లి, జూలై 16 : కాచాపూర్‌లోని పంచాయతీ కార్యాలయంలో జూలపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు.

## అరుణాచలం దివ్య క్షేత్రానికి ప్రత్యేక బస్సు

మంథని, జూలై 16: అరుణాచలం దివ్య క్షేత్రానికి ప్రత్యేక బస్సు నడిస్తున్నట్లు మంథని డిపో విలేజ్ బస్సు అధికారి వేల్పుల చంద్రమౌళి మంగళవారం తెలిపారు. ఈ నెల 19 నుంచి గోదావరిఖని డిపో నుంచి వయా మంథని మీదుగా అరుణాచలం క్షేత్రానికి ప్రత్యేక బస్సు సర్వీసు బయలుదేరుతుందన్నారు. ఈ నెల 20న రాత్రి అరుణాచలం, 22న ఉదయం అలంపూర్ జోగులాంబ దేవాలయం చేరుకుంటుందన్నారు.